
వెదురుతట్టలో రకరకాల పూలమాలలు సర్దుకొని, ప్లాట్‌ఫాం మీద అటు, ఇటు తిరుగుతూ "మల్లె పూలు, కనకాంబరాలు, ఆకు సంపెంగలు...." అని గట్టిగా అరుస్తూ అమ్ముకొంటుంది జయ

జయ దాని అసలు పేరుకాదు. దానికది పెట్టుకొన్న పేరు. తలిదండ్రులు నామకరణం చేశాక, పేరు చాలాసార్లు మార్చుకొంది. అంచేత దానికి ప్రస్తుతపు పేరే తప్ప పాత పేర్లు గుర్తుండవు. ఇదివరలో ఇలా పూలమ్ముతోనే, టౌన్‌కి దిగిన ప్రయాణీకులలో "ఆకలి చూపుల వాళ్ళని" గుర్తించి వాళ్ళని తన గుడిసెకి తీసుకుపోవటానికి ప్రయత్నించేది. ఇప్పుడాబాధ లేదు.


సి. ఆనందారామం


సుబ్బారావు తనను చేరదీసినప్పటి నుంచి ఆ గొడవ తప్పిపోయింది. ఒకప్పుడు "ఆకలి చూపుల వాళ్ళని" చీదరించుకొంటూనే, చిరునవ్వులతో ఆహ్వానించేది. ఇప్పుడు వాళ్ళని చూసి పరిహాసంగా ఒక విధమయిన రిలీఫ్‌తో నవ్వుకుంటుంది. "మల్లెపూలు.... కనకాంబరాలు.... ఆకు సంపెంగలు...." అంటూ అటూ, ఇటూ తిరుగుతోంది. చవకరకం నైలాన్ చీర అయినా అందంగా వుంది దాని వంటిమీద. ముఖానికి స్నో, పౌడర్ రాసుకుని బొట్టు కాటుకతో అలంకరించుకుంది. నవరం లేకుండానే పొడుగ్గా వేలాడుతున్న జడలో కనకాంబరాల మాలవేలాడతీసింది. ఇటీవల జీవితంలో లభించిన తృప్తితో ముఖంలోకి కొత్త ఉత్సాహం వచ్చింది. కళ్ళు నవచైతన్యంతో కళకళలాడుతున్నాయి. అసలే అందమైన ముఖంలో వింత ఆకర్షణ- అలవాటుగా వచ్చిన చిలిపి చూపులు, అల్లరినవ్వు. పూలు కావలసినా, అక్కర్లేకపోయినా దానిని మరి కాసేపు చూడాలనీ, దానిని ఏ వంకతోనైనా పలకరించాలనీ. చేయైనా తగిలితే చాలుననీ. మొగవాళ్ళంతా వెఱ్ఱెత్తినట్టు దానిచుట్టూ మూగుతున్నారు. తట్టలో పూలమాలలు చకచక తరిగిపోతున్నాయి. తట్టక్రింద కాగితం అడుగున చిల్లరడబ్బులు పేరుకుంటున్నాయి.

"మల్లెపూలు...." అంటూ అరవబోతున్న జయ గొంతు తటాలున ఆగిపోయింది. తనకు కొన్ని గజాల దూరంలో జరుగుతున్న గలాటా ఆమెను ఆకర్షించింది. ఎవరో పడుచుపిల్ల జంతికలూ, వడలూ అమ్ముతోంది. ఎవడో ఆ అమ్మాయి చెయ్యిపట్టుకుని ఏదో అంటున్నాడు— ఆ అమ్మాయి విడిపించుకోవాలని పెనుగులాడుతోంది. ఇలాంటి అనుభవాల్లో రాటుదేరిన జయ చకచక అక్కడికి నడిచింది.



తన అరచెయ్యి అడ్డంగా తిప్పి మొగవాడి చేతిమీద ఒక్కటి కొట్టింది. వాడిపట్టు విడిపోయింది. ఆ అమ్మాయి తన చెయ్యి వెనక్కి తీసుకుని పైటకొంగుతో కన్నీళ్ళు తుడుచుకుంది.

"ఏంటిరా! గలాభా!" జయ దబాయింపుగా అంది ఆ మొగవాడితో.... ఒకప్పుడు జయ కూడా సిగ్గుతో, సంకోచంతో ముడుచుకుపోయేది. గట్టిగా మాటాడటానికి కూడా భయపడేది. రాను రాను, ఈ లోకంలో నోరు పెట్టుకు బతకాల్సిందేనని పాఠం నేర్చుకొంది. ఇప్పుడు దానికి ఎవరంటేనూ భయంలేదు. ఏం మాట్లాడటానికయినా సంకోచపడదు. జయ అంత గట్టిగా దబాయించినా ఆ మొగవాడేం మాట్లాడలేదు. అక్కణ్నించి ఎలా తప్పించుకుపోదామా అని చూస్తున్నట్టు కనబడ్డాడు. ఆసరా దొరికిన ధైర్యంతో ఆ అమ్మాయి గద్గదకంఠంతో "చూడక్కా! నా చెయ్యి పట్టుకుని తనతో రమ్మంటాడు. నే నట్లాంటిదానిని కానంటే, పోలీసుల కప్పగిస్తా నంటాడు-" అని చెప్పుకొంది. జయ పళ్ళుకొరుకుతూ "దొంగసచ్చినోడా! పోలీసుల కప్పగిస్తావురా, పోలీసులకి! పిలవరా పోలీసుల్ని. పిలు! వాళ్ళకప్పగిస్తాను." అంది వాడి కాలరు పట్టి ఊపుతూ. అప్పటికే ఈ గలభాకి చాలామంది చేరారు అక్కడికి ఏమిటేమిటని అడుగుతూ. ఆ అమ్మాయి సిగ్గుతో "వదిలెయ్ అక్కా! గొడవొద్దు" అంది.



# దేవత ఎవరూ?

పి. ఆనందరామం

జయ కూడా పరిస్థితి అర్థం చేసుకుని "పోరా. పో. యెదవా!" అని అతడిని వదిలేసి "ఏం లేదు పొండి" అని చుట్టూ చేరినివాళ్ళని గదిమి. ఆ అమ్మాయిని చెయ్యిపట్టుకుని బయటకు తీసుకురాబోయింది. కాలిపోతోంది ఆ చెయ్యి.

"అరె! నీకు జ్వరంగా వుంది." అంది ఆశ్చర్యంగా. ఆ అమ్మాయి తల దించుకుంది. కంటి కొలకుల్లో నీళ్ళు.

"సరే! సరే! ముందు పద!" అని చెయ్యిపట్టుకు బయటకు తీసుకొచ్చింది. నీరసంగా వేస్తోంది ఆ అమ్మాయి అడుగులు.

"నీ పేరేంటీ?"

"రమ."

"చక్కని పేరు. మనిషీ చక్కనిదే!" అనుకుంది మనసులో.

"ఎవరూ లేరా!"

"పెళ్ళయింది. మొగుడున్నాడు"

నడుస్తున్నది చటుక్కున ఆగిపోయింది జయ. పెళ్ళయి మొగుడున్న ఆడవాళ్ళెవరూ ఇలా అమ్మటానికి రారు. తనలాంటి వాళ్ళే వస్తారు.

"మరి, ఇంత జ్వరంలో ఇక్కడికెట్లా రానిచ్చాడు?"

ఆ అమ్మాయి మాట్లాడలేదు. జ్వరంతో కంటే మనసులో, కలిగిన బాధతో ఆ అమ్మాయి ముఖం ఎర్రబడిపోయింది.

మీ ఇల్లెక్కడ?"

"కూలీల లైన్లో ఆరో ఇల్లు!"

"అక్కడా!"

"అవును. మా ఇంటికిరా"

"ఎందుకులే! ఇంటికిపో! మందేసుకుని పడుకో! కొరోసిన్ కొనుక్కుని యేసుకో! ఇప్పుడోటీ. రాత్రోటీ. తగ్గిపోతే రేపొద్దున్న కూడా యేసుకో!"

తన కొద్దిపాటి జీవితంలో జయ అనేక రోగాలు అనుభవించింది. అందుచేత అన్నిటికీ దానికి వైద్యాలు తెలుసు.

ఆ అమ్మాయి అలాగే తల వంచుకుని "నా దగ్గిర డబ్బులు లేవు" అంది

జయ నిలిచిపోయింది. తలలో ఎన్నెన్నో ప్రశ్నలు. ఆ అమాయకురాలి ముఖం చూస్తూ అడగలేని ఎన్నెన్నో ప్రశ్నలు. తనను ఇంటికి రమ్మని ఆహ్వానించటంలోనే ఎంత అమాయకురాలో తెలుస్తోంది.

"మా ఇంటికి రా అక్కా!" అంది రమ మళ్ళీ. ఆ సంబోధన జయ మనసును గాలంలా లాగుతోంది. తనను అలా ఆత్మీయంగా పిలిచే వ్యక్తికోసం ఏమైనా చెయ్యటానికి సిద్ధంగా ఉంటుంది జయ

# పల్లవి

పతనమవుతోన్న భూస్వామ్య
సామ్రాజ్యవాద
అరాచక శిథిల వ్యవస్థనుండి
సమతా మమతలు పండే
మహోన్నత మానవత్వపు పొలాల్లోకి
నన్ను నడిపిస్తోన్న, నా
రాజకీయ విశ్వాసంనుండి
నా శ్వాసనుండి
నన్ను వేరుపరచాలని
ప్రజకి నేను
శత్రువునని చెప్పబోయి
కుప్పకూలి చప్పబడిపోతున్నారు పాలకులు

అబద్ధం కనే అబద్ధాల పిల్లల్లా
గుడ్డివాడు గోతిలో పదేపదే
అదేపనిగా పడిపోయినట్టుగా
ఈ దేశ చరిత్రలో
జరిగిందే మళ్ళీ మళ్ళీ జరూరుగా
జరుగుతూనే వుంది.

ఎన్నికల దోవలో పల్లేరుగాయలు తప్ప
పచ్చిక బయళ్ళుండవు
పార్లమెంటరీ పంథాలో ప్రజాశక్తికి
అవహేళన అవమానం తప్ప
విజయోత్సవా లుండవు
వన్నె తరగడమేగాని మానవశక్తి పెరగదు
కొత్తరక్తం ఇంజక్టు కాదు.

ఆకలితో నకనకలాడే
అసంఖ్యాక అశేష ప్రజారాశిని
ఎన్నికల ఊబిలోకి లాగకండి
ముంచకండి
మానవ పరిణామంలో
ఏనాడైనా తిరుగుబాటుదే పైచేయి

ప్రపంచ పురోగతి సాంతం
శ్రమజీవి నెత్తుటిబొట్లులోనే ఇమిడివుంది

ఆగస్టు పదిహేను ద్రోహాన్ని చెప్పకపోతే
అన్నం సహించదు నాకు

ఏ రోజైనా
ప్రజాపోరాటాల విజయాన్ని రచించకపోతే
ఆ రోజు జీవించినట్టుండదు

ఈ మట్టి నాకు
పట్టెడన్నం పెట్టి పాలు తాపింది

రాక్షస భూస్వామ్యపు రంపపుకోతల్నుండి
తనను విముక్తి చేసి
రుణం తీర్చుకొంటాను

విప్లవవీరుల త్యాగాల నెత్తుటి దీపాల్ని చేతి
కందించింది
గమ్యాన్ని చూపి తుదివరకూ కొనసాగ
మంది

గొంతులో ఊపిర్లు ఉన్నంతవరకు
మదిలో ఓనమాలు మెదిలేంతవరకు
ఈ బాధ్యతను పూలమాలగా స్వీకరిస్తాను

అనుదినం ఆయుధాల పహరాతో
కుట్రలూ కుహకాలతో
చట్టాల ఉక్కుచట్రాలలో ఇరికించి హింసించి
పోరుపాటు నోరునొక్కి ఊరేగాలను
కుంటున్నారు ఏలినవారు

ఇప్పటికే భూమి ఎల్లెడలా పాట పాకిపోయి
బీటలెత్తిన పొలాల్లోకి సెతం ఇంకిపోయి
మొలకెత్తి చేనులై కనుపచ్చగా నవ్వు
తోంది

ప్రజల రక్తనాళాల్లో ప్రతిధ్వనిస్తోంది
పల్లవి దొరకదు.

—చెరబండరాజు

మనసు. అంత ప్రేమ సుడులు తిరుగుతోంది ఆ అలసిపోయిన హృదయంలో. కాని, అక్కడికి వెళ్ళాలంటే చాలా సంకోచంగా ఉంది. కూలీలలైను జయకి తెలుసు. తమ రేకులషెడ్లకి కొద్ది దూరంలోనే ఉన్నాయి ఆ లైన్లు. అంత దగ్గిరలో ఉన్నా ఆ మనుష్యులమధ్య దూరంమాత్రం చెప్పలేనంత. లైన్లలో ఆడవాళ్ళెవరూ షెడ్లలో వాళ్ళని తమ దగ్గిరకి రానియ్యరు. వాళ్ళని గర్భశత్రువుల్లా చూస్తారు. చీడ పురుగుల్లా చీదరించుకొంటారు. రేకులషెడ్లలో వుండే ఆడవాళ్ళంతా వొళ్ళమ్ముకు బ్రతికేవాళ్ళు కావటమే అందుకు కారణం. షెడ్లలో వాళ్ళని అంత చీదరించుకొంటూన్న లైన్లలోవాళ్ళు గొప్ప శీలవంతులా అంటే అదేం కాదు వాళ్ళలో వాళ్ళకి పోట్లాటలు వచ్చినప్పుడు బారలు జాపుకొంటూ. విడిపోయిన జుట్టు ముడేసుకొంటూ "వాసేయ్! నీ బాగోతం నాకు తెలదేంటె! కాఫీ హోటలు సుబ్బయ్యగాడితో హోటెలెనక సీకటిగదిలో నీ ముచ్చట్లు యెరగని దెవుడో?" అంటే. "నోరుముయ్యే! కిరాణా కొట్టు కామేశంగాణ్ని యేకంగా యింటికే పిలిపించుకున్నావుగదే!" అని ఒకర్నొకరు జాడించుకొంటారు. ఇందులో నిజమెంతో అబద్ధమెంతో కానీ, అక్కడ ఆడవాళ్ళ పోట్లాటలలో ఇలాటి తిట్లు సర్వసాధారణం. అయినా లైన్లలో వాళ్ళ గొప్ప లైన్లలో వాళ్ళదే! వాళ్ళు షెడ్లలో వాళ్ళతో మాట్లాడరు. వాళ్ళని దగ్గరకి చేరనివ్వరు.

అందుకే రమతో వెళ్ళటానికి సంకోచించింది జయ. "అక్కా! నాకు అమ్మా నాన్నా లేరు. నాన్న నాకిచ్చిన కొంచెం పొలమూ, మామయ్య నా పెళ్ళి పేరుతో అమ్మేశాడు. ఇప్పుడు నాకే ఆధారమూ లేకుండా పోయింది" బిక్కముఖంతో అంది రమ.

ఆ మాటలు వింటుంటే జయ మనసు జలదరించింది. అభాగ్యులైన ఆడవాళ్ళందరి కథలూ ఒక్కలాగే ఉంటాయా అనుకుంది. "ఆ మొగుడు సచ్చినోడు ఏ భోగం కొంపల్లో చస్తున్నాడో?" అని కసిగా మెటికలు విరుచుకొంది. జ్వరంతో వున్న రమని ఒంటరిగా వదలలేక చెయ్యి పట్టుకుని ఇంట్లోకి తీసికెళ్ళింది. మంచం వాల్చి పడుకోమంది. రమ ఏదో చెప్పబోతుంటే - "మాట్లాడకు" అని మాట్లాడనియ్యలేదు. తనే బజారెళ్ళి క్రోసిన్ మాత్రలూ, హోటల్ కెళ్ళి కాఫీ తీసుకొచ్చింది. మాత్ర మింగించి కాఫీ త్రాగించి "తలుపేసుకు పడుకో?" అని వచ్చేసింది.

ఇంటి కొచ్చినా జయ మనసు స్థిమితపడలేదు. ఆ రోజు సంపాదన బాగా వచ్చిందన్న సంతోషం కూడా లేకుండా పోయింది. ఆడదాని జీవితంలో పెళ్ళి ముఖ్యమంటారు. పెళ్ళి వల్ల రక్షణ వస్తుందంటారు. మరి ఆ పెళ్ళే జీవితానికి శాపమయితే?

తల్లి చిన్నప్పుడే చచ్చిపోయింది. తండ్రి మరోదాన్ని పెళ్ళి చేసుకున్నాడు. ఆ మారుటి తల్లి చిన్నతనంనుంచీ తనకు నరకాన్ని చూపించింది. తండ్రి తనకు పెళ్ళి చేసానన్నాడు. సవతి తల్లి నరకం నుంచి తనకు విముక్తి కలుగుతుందని ఎంతో ఆనందించింది. కానీ, తండ్రి.... తనను కన్నతండ్రి.... పెళ్ళిపేరుతో తనను ఒక రాక్షసుడికి అమ్మినట్లు అమ్ముడుపోయాక కాని తెలుసుకోలేకపోయింది. అక్కడినుంచీ చేతులు మారి చిత్రహింస అనుభవించి.... చివరకు.

"ఏంటే? అట్టా కూసుని ఆలోసిస్తన్నావు?" అన్న సుబ్బారావు పలకరింత విని ఉలిక్కిపడింది. వాన వెలిసిన తరువాత లేత ఎండ మెరిసినట్లు దాని పెదవుల మీదకు నవ్వు వచ్చింది. సుబ్బారావు తన జీవితంలో మెరిసిన వెన్నెల రేఖ. అతడితో పరిచయమయినప్పటినుంచీ చికాకులు. బెంగలు మరిచిపోయింది. పాతివ్రత్యానికి నిజమయిన అర్థం దాని కిన్నాళ్ళకు తెలిసింది. సుబ్బారావుని తప్ప మరొకడిని మనసులోనైనా తలుచుకోలేదు అది.

ఈమధ్య ఇద్దరూ కలిసి ఈ షెడ్డకి

దూరంగా చిన్న ఇలు కట్టుకోవాలనుకున్నారు. ఆ ఆశ జయకి ఎంతో ఆనందం కలిగించింది. ఇద్దరూ డబ్బు కూడబెట్టసాగారు. సుబ్బారావు సంపాదిస్తాడుగాని. అంతా అతడి సరదాలకే సరిపోయి అతడు కూడబెట్టేదానికంటె, జయ కూడబెట్టేదే ఎక్కువ- అయినా జయ అతడినేమీ అనదు- అనలేదు తనూ. అతడూ- ఆ షెడ్లకి దూరంగా వేరేఇంట్లో ఒకరి కొకరుగా.... ఈ ఆలోచనే చాలు దానికి- మనసంతా ఆనందంతో నిండిపోయింది. ఎప్పుడైనా సుబ్బారావు డ్యూటీ మీద మరో ఊరు వెళ్ళి రెండు రోజుల వరకూ రాకపోతే సరిగ్గా తిండి కూడా తినదు జయ. పోగు చేసిన డబ్బంతా సుబ్బారావు పెట్టెలోనే వుంటుంది ఆ పెట్టెకి తాళం చెవి మాత్రం జయ మెడలో వున్న నల్లతాడుకి వుంటుంది. సుబ్బారావుకి డబ్బు కావాలంటే. ఆయన అడిగి. జయకు లెక్క చెప్పి తీసుకోవలసిందే!

ఆ రోజు రాత్రి జయా, సుబ్బారావూ పోగుచేసిన డబ్బంతా లెక్క పెట్టుకున్నారు. ఈ పని వాళ్ళు రెండురోజులకొకసారైనా చేస్తారు. సుబ్బారావు మెరుస్తున్న కళ్ళతో "తొమ్మిది వందల యాభై మూడు...." అని లెక్క పెట్టాడు

"ఇంకా నలభై ఏడు పోగయితే...." అంది రాగంతీస్తున్నట్లు జయ వాళ్ళిద్దరు అక్కడికి కొంచెం దూరంలో వున్న ఒక మోస్తరు ఇంటిని వెయ్యి రూపాయలకి బేరమాడారు. ఇటుక గోడలు-నాలుగ్గదులు మట్టినేల,వరి గడ్డి కప్పు, ముందు కొంచెం స్థలం-ఆ ఇల్లంతా పరమానందంతో రెండు సార్లు చుట్టి వచ్చింది. ఎప్పుడైనా నిద్ర రాక. స్తిమితంగా కళ్ళుమూసుకుని పడుకున్నప్పుడు దాని మనసులో ఆ ఇల్లే పంచరంగుల్లో తిరుగుతుంది. ఇల్లు - తన ఇల్లు కాదు! కాదు! తమ ఇల్లు....ఎంతో తీయగా ఉన్న ఆ భావాన్ని తనలో తను మళ్ళీ మళ్ళీ మననం చేసుకొంటుంది

ఆ రోజు సుబ్బారావు డ్యూటీమీద వెళ్ళాలి- రావటానికి రెండురోజులు అవుతుందని చెప్పాడు-జయకి బెంగగా వుంది. ఎప్పటికప్పుడు జయ అలా బెంగపడుతూంటే. సుబ్బారావుకి చాలా ఆనందంగా వుంటుంది. "రెండు రోజులే కదంటే! వచ్చేస్తాలే! వచ్చేప్పుడు ఏం తెమ్మంటావో చెప్పు!" అన్నాడు ఇలా రెండు రోజులు డ్యూటీ మీద వెళ్ళినప్పుడల్లా వచ్చేటప్పుడు జయ కోసం ఏదో ఒకటి తెస్తుంటాడు.

"రాళ్ళ తల పిన్ను తెచ్చిపెట్టు"అంది

"అట్టాగే "అని వెళ్ళిపోయాడు సుబ్బారావు వెళ్ళగానే. తనలో ప్రాణశక్తి ఏదో హరించుకుపోయినట్టు అలా కూచుండిపోయింది కొంత సేపు ఎలాగో లేచి పూలు కొని, మాలలు కట్టి బుట్టలో సర్దుకుని బయలుదేరింది ప్లాట్‌ఫాం మీద తిరుగుతూ పూలమ్ముకుని డబ్బులు బుట్ట అడుగున కాగితంకింద పోసుకుంది ఆ తర్వాత యింటికి పోవాలనిపించలేదు ఆ రేకుల షెడ్‌యింట్లో తనకేం వుంది? వంట మాత్రం యెవరికోసం చెయ్యాలి?

రమ ఎలా వుందో చూడా లనిపించింది. ఆ షెడ్లలో ఇళ్ళలోకి వెళ్ళటానికి కొంత సంకోచించినా రమ ఆరోగ్యం తెలుసుకోవాలని బయలుదేరింది మంచంలో నిరసంగా పడుకుని ఉంది రమ. జయను చూడగానే సంతోషంగా లేచి కూచ్చుని "రా అక్కా" అంది జయ వెళ్ళి రమ పక్కన కూచుని నుదుటి మీద చెయ్యివేసి చూసింది జ్వరం లేదు "ఏమైనా తిన్నావా" అంది. రమ తల అడ్డంగా తిప్పింది దిగులుగా "ఇంట్లో డబ్బులు లేవు- ఏదైనా అమ్ముకుందామన్నా నిన్న జరిగిన గొడవకి భయంగా ఉంది. ఒక్కసారి పోలీసుల చేతుల్లో పడితే....హమ్మో గుండె జారుతుంది"

జయ వెళ్ళి హోటలో ఆరు ఇడ్లెను పచ్చడితో పొట్లం కట్టించుకుని వచ్చింది. రమకి మూడు పెట్టి తను మూడు తింది. కాఫీ తెచ్చి రమ కిచ్చి తను తాగింది

"ఇప్పుడు చెప్పు నీ మొగుడెందుకిట్టా వదిలి పోతున్నాడు నిన్ను?" అడిగేసింది

"ఏమోనక్కా! ఆ రోజు- అదే ఇక్కడికొచ్చిన రోజు- తాగొచ్చి మీద పడబోయాడు. భయం వేసి అరిచాను. చీదరేసి తోసేశాను. కోపం తెచ్చుకుని రాత్రికి రాత్రి వెళ్ళిపోయాడు అంతే! మళ్ళీ రాలేదు. ఇంట్లో ఒక్క దాన్నీ- డబ్బులేదు- ఏమయిపోతానో. తలుచుకొంటే గుండె గుబిల్లుమంటుంది."

పరిస్థితి అర్థమయింది జయకి. జాలేసింది "రమా! చిన్న పిల్లవమ్మా! నీకేం తెలవదు. అట్టా చీదరించుకో కూడదు. తోసెయ్యకూడదు మొదట్లో కొంచెం కష్టంగానే ఉంటది. సర్దుకోవాలి! తొందరపడితే ఏం జరిగిందో చూడు"

రమ మోకాలి మీద గడ్డం ఆనించుకుని జయ చెప్పేవన్నీ శ్రద్ధగా వింది. జయ ఇంకా చాలా చాలా చెప్పింది.

రమ సిగ్గుపడుతూ, భయపడుతూ, అప్పుడప్పుడు కొద్దిగా చికాకుపడుతూ అన్నీ మనసు కెక్కించుకుంది.

జయ లేచి వొళ్ళు విరుచుకుంది చిన్న పిల్లలా ముడుచుకు కూర్చున్న రమను చూస్తోంటే జయలో ఏదో వాత్సల్యం పొంగుతోంది

"నీ మొగుడి పేరేంటో చెప్పు. మా సుబ్బారావుతో బుద్ధి చెప్పిస్తా నీ దగ్గరకి పంపుతా! మళ్ళీ అడు పారిపోకుండా సూసుకోవలసింది మాత్రం నువ్వే!"

"మా ఆయన పేరుకూడా సుబ్బారావే! రైల్వే కూలి." నిలబడిన జయ చటుక్కున కూచుంది.

"ఏం టన్నావ్?"

"నిజంగా! ఆయన పేరు సుబ్బారావు. మీ ఆయన పేరుకూడా సుబ్బారావేనా?"

జయ సమాధానం చెప్పలేదు. రమ ఆమెని కుదుపుతూ "అక్కా! ఎందుకిలా అయిపోయావ్?" అంది.

జయ ఆమె ముఖం చూడకుండా "మీ ఆయన ఫొటో ఉందా?" అంది.

"ఆ! పెళ్ళిఫోటో వుంది."

రమ లేచి పెట్టె అడుగున దాచి ఉంచిన ఫొటో తీసి తెచ్చి చూపించింది. జయ కొంచెం సేపు దానినే చూస్తూ కూచుని, ఆ ఫొటో గభాలున కిందపడేసి లేచి వెళ్ళిపోయింది రమ "అక్కా, అక్కా!" అని పిలవటం వినిపించింది. కానీ వెను తిరగలేదు.

సుబ్బారావు చాలా హుషారుగావచ్చాడు ఈల వేసుకుంటూ తన సంచీలోంచి రాళ్ళ తల పిన్ను తీసి "జయా! ఏం తెచ్చానో చూడు!" అన్నాడు.

జయ చూడలేదు,మాటాడలేదు అప్పుడు చూశాడు సుబ్బారావు. జయ మామూలుగా లేదని.

"ఏమ్ యా! ఏంటి? ఎందు కట్టాగున్నావ్." జయ భుజం పట్టి కుదిపాడు. జయ కళ్ళు ఎఱ్ఱగా రక్తం చిమ్ముతున్నట్లున్నాయి ఆ ఎఱుపు ఏమిటో అర్థం కాలేదు సుబ్బారావు . అతనికి భయం వేసింది. కోపమూ వచ్చింది. తన మనసులోని అన్ని చికాకులనూ కోపంగా మార్చేసుకొనే స్వభావమేదో వుంది అతనిలో.

"నువ్వు పెళ్ళి చేసుకున్నావా?" దోషిని నిలదీసినట్లు అడిగింది జయ.

"ఆఁను! చేసుకున్నాను. ఏం?" నిర్లక్ష్యంగా తల విదిలిస్తూ అన్నాడు సుబ్బారావు నిర్ఘాంతపోయి చూసింది జయ

ఆ చూపులు కొంత ఇబ్బందికలిగించినా కోపంగా. విసురుగా "ఏంటి? నేను పెళ్ళి చేసుకోకూడదా? మొగోణ్ణి కానా?"అన్నాడు

జయకు మాట్లాడా లనిపించలేదు. మాటాడకుండా ఉండలేకపోతోంది.

"నేను లేనా?"

అదేదో పెద్ద పరిహాసమయినట్లు వికట

బడి నవ్వాడు సుబ్బారావు.

"ఉంటే? నువ్వు పెళ్ళాని వవుతావా? పెళ్ళాం పెళ్ళామే! వెయ్యి రూపాయలు కట్నమిచ్చారు-పెళ్ళి చేసుకున్నా!"

"ఆ డబ్బుతోనే నా చెల్లి పెళ్ళయింది. అయినా యిదెక్కడిగోలే? నా యింటి వూసు నీ కెందుకు? లే! లేచి తొరగా స్నానం చేసి రా!" చికాకు వడిపోతూ అన్నాడు.

జయ మనసు మొద్దుబారి పోసాగింది. కళ్ళముందు చీకటి తెరలు కమ్ముకొంటున్నాయి. అయినా మాట్లాడటం ఆపలేదు. దాని లోలోపలి యేదో శక్తి దాని చేత మాట్లాడిస్తోంది.

"అక్కడ వయసులో వున్న చిన్న పిల్లని వొదిలి నువ్వు చేసే నిర్వాకమేంటి? అక్కడపిల జ్వరంతో దిక్కు లేక పడుంటే పెళ్ళిచేసుకొని వూరి తిప్పగించి పోదామనుకున్నావా?"

సుబ్బారావుకి వళ్ళు తెలీని కోపమొచ్చింది.

"ఏంటే వాగుతున్నావ్?" అని చెయ్యెత్తి అంతలో తగ్గి "అసలియ్యన్నీ నీకెట్లా తెలుసు? ఎవరు చెప్పారు?" అన్నాడు.

"ఎవరూ చెప్పలేదు. నేనే చూశాను. నా కళ్ళతో చూశాను."

"ఏంటె? నువ్వు.... నా ఇంటికెళ్ళావా."

"ఎల్లాను. రమ నన్ను తెలిసో, తెలవకో 'అక్కా,' అని పిలిచి ఇంటికి రమ్మంది. ఎల్లాను అన్నీ తెలిశాయి. ఛీ! ఛీ!"

జయ "ఛీ! ఛీ!"లు జయ నోట్లో ఉండగానే సుబ్బారావు జయ జుట్టుపట్టుకున్నాడు. దెయ్యం పట్టినటు జయ జుటు పటుకుని వంగదీసి గుద్దుతూ "ఏంటే, సిగ్గుమాలిన దానా? నా ఇంటికెళ్ళావా? ఎన్ని గుండెలే నీకు ఆ గడప తొక్కటానికి? అన్నెం పున్నెం తెలీని నా పెళ్ళానికి నీ టక్కుటమారాలన్నీ నేర్పటాని కెళ్ళవేంటే? నా కొంపలో చిచ్చెడదావనుకున్నావేంటే? దొంగలం.... మరోసారి అటు తొంగి చూశావంటె, ప్రాణాలతో వొదల్ను. ఎంతలో ఉండాలో అంతలో పడుండు- ఛీ! ఎంతబాగా చూసినా, గొడవ బుద్ధులే మయిపోతాయి! యిశ్వాసం లేని బతుకులు" అని కసి తీరా బాది, తన పెట్టె తీసుకుని వెళ్ళిపోయాడు.

జయకి మనసూ శరీరమూ కూడా భగ భగ మంటున్నాయి. సుబ్బారావు దెబ్బలను మించి బాధ పెడుతున్నాయి అతని మాటలు.

"ఏంటే! నేను పెళ్ళి చేసుకోకూడదా?" ఎంత మామూలుగా అన్నాడు! తనెందుకంత వెర్రిదయిపోయింది? పెళ్ళిలో తన కేనాడూ నమ్మకం లేదు. పెళ్ళి చేసుకున్న మహానుభావుడే తన బతుకు బుగ్గి చేశాడు. పెళ్ళిని మించిన అద్భుతమైన బంధమేదో తమ మధ్య వుందని నమ్మింది కానీ.... అదికాదు. తమ అనుబంధానికి అతని దృష్టిలో అసలు ఏ పేరూ లేదు—అతనికి పెళ్ళికావాలి! అతడు తన ఇంట్లో తనతో గడుపుతుంటే, ఇంటో పరమ పవిత్రంగా వుండే పతివ్రత భార్యకావాలి! ఇదేమిటిది? ఇలా ఎందుకుంటుంది పురుష స్వభావం? పోనీ తనమీద గౌరవం లేకపోతే, తనను అసహ్యించుకుని చీదరించుకున్నా, అతనిని అర్థం చేసుకో గలిగేది. కానీ, భార్య ముఖం కూడా చూడకుండా తనతో గడుపుతూ ...

జయకి అర్థం కాని విషయం మరొకటి-అతని ఇంటికి తను వెళితే అతనికెందుకంత కోపం రావాలి?

---

మనం ప్రదర్శించే గుణాలనుబట్టి మనుషులను ఆకర్షిస్తాం. మనలోని గుణాలనుబట్టి నిలుపుకుంటాం.

— ప్వార్క్

* * *

జీవితం విజ్ఞానం చేత నడపబడాలి. ప్రేమ చేత ప్రకోపింపబడాలి. అదే మంచి జీవితం.

— బెర్ట్రాండ్ రస్సెల్

---

తను వెళ్ళటంవల్ల ఆ యిల్లు అపవిత్రమయిపోయిందా! తను అతని భార్యతో మాట్లాడకూడదా? అతని భార్య తనతో స్నేహం చెయ్యకూడదా? మరి అంతటి నీచురాలైన తనను యితడెందుకు ప్రేమిసున్నాడు? ప్రేమిస్తున్నాడా? ఇందాక యేమన్నాడు? తనకు విశ్వాసం లేదన్నాడు అంటే? అతడు తనను వుద్ధరిస్తున్నాడు! అందుకు తను విశ్వాసంతో పడి వుండాలి! అతనికి వుండక్కర్లేదా విశ్వాసం? అతడు పొందలేదా ఆనందం? అబ్బా- ఎక్కడివి ఈ సాంఘిక సూత్రాలు? ఏ తర్కానికీ లొంగని ఈ సూత్ర నిర్మాత ఎవరు? ఇంకెవరు? మరో సుబ్బారావే! ఒక పురుష పుంగవుడు!

ఐదు రోజులతర్వాత జయ మంచం మీద నుంచి లేచిచూసుకున్న తరువాత తెలిసిన మొట్టమొదటి విషయం, తను ఆనాటి వరకూ ఎంతో కష్టపడి కూడబెట్టిన డబ్బు సుబ్బారావు తోపాటు నడిచి వెళ్ళిపోయిందని. తన డబ్బూ, అతని డబ్బూ అతని పెట్టెలోనే ఉంది. అతడా పెట్టెతీసుకుని వెళ్ళిపోయాడు. కూడబెటిన దానిలో తన డబ్బే ఎక్కువ. ఇన్ని రోజులుగా తాళం చెవి తన మెడలో ఉందని మురిసిపోయింది. ఇప్పుడా తాళం చెవి దేనికి? తాళంచెవి లేకపోయినా ఎలాగైనా పెట్టెతెరుచుకోవచ్చును-కాని, తాళంచెవి వున్నంత మాత్రాన పెట్టెలో ఉన్న తన డబ్బు తనకి రాదు... తన ఆలోచనలలో ప్రధానమయిన పొరపాటు- ఆ పెట్టె అక్కడ శాశ్వతంగా ఉంటుందనుకోవటం. అందుకే తాళంచెవి మెడలో కట్టుకుని మహారాణిలా, సర్వాధికారిణిలా మురిసిపోయింది.

మిగిలిన వన్నీ ఏడెలా వున్నా, ముందు తన డబ్బు తను తెచ్చుకోవాలి. రోజు గడవాలి కదా?

పగటి వేళ వెళ్తే సుబ్బారావు ఏమంటాడోనని బాగా చీకటి పడాక వెళ్ళింది. తలుపులు వేసివున్నాయి. నెమ్మదిగాతటింది. తలుపులు తెరుచుకున్నాయి గుమ్మంలో రమ నిలబడింది. జయ వికసించిన ముఖంతో "బాగున్నావా రమా?" అంది రమ ముఖం చిట్లించుకుని కంపరంగా అంటురోగిని చూసినట్లు వెనక్కు తగ్గి "నువ్వా? మళ్ళా ఎందుకొచ్చావే? ఛీ! నువ్వు ఇట్లాంటిదానివని తెలిసే నిన్ను నా గడప తొక్క నియ్యక పొయ్యే దానిని. ముందు అవతలకి నడు నా సంసారం అట్టా పాడయి పోయిందని ఎందరు దేవతలకో మొక్కాను. ఈనాటికి ఏ దేవతో నన్ను కరుణించగా నా సంసారం చక్కబడింది. మళ్ళీ నా సంసారంలో నిప్పులు పొయ్యకు పో!" అని దభాలున తలుపులు మూసేసుకుంది. రమ తలలో ధగ ధగ మెరిసింది సుబ్బారావు తెచ్చిన రాళ్ళ పిన్ను.

"ఎవరూ?" అని సుబ్బారావు అడగటమూ, "ఎవరో యెదురింటావిడ. డబ్బు అప్పు కావాలని వచ్చింది. లేదని చెప్పేశాను" అని రమ అనటమూ జయకు వినిపించింది. అమాయకురాలైన రమ యెంత గడుసు తేరిందీ? తన పేరైనా అతని దగిర యెత్తటంలేదు. ఇదంతా తాను నేర్పిన విద్యేకదా? జయ నవ్వుకుంది.

"ఏ దేవతో తనను కరుణించిందట? ఆ దేవత యెవరు?" రమ మాటలు తలుచుకొంటు తనలో తను ప్రశ్నించుకొంటూంది జయ. దాచుకున్న డబ్బంతా సుబ్బారావు దంపతుల పాలుకాగా, పూలమ్మే నెపంతో 'ఆకలిచూపుల వాళ్ళని' బ్రతుకు తెరువుకోసం కవ్వించవలసి వచ్చినప్పుడు ఆమె అంతరంగం "దేవత ఎవరూ?" అని నవ్వుకుంటూ ఉంటుంది.

●